# ముచ్చటైన ముఖచిత్రం

ఎమ్.వి.వి. సత్యనారాయణ

నాకు వుదయం నుండీ ఏమీ తోచడంలేదు. ఈ ప్రాంతంలోకి అక్రమంగా రవాణా అవుతున్న బంగారు బిస్కట్లూ, నీలిచిత్రాల వీడియో కాసెట్లూ, విదేశీ వాచీలు, డాలర్ నోట్లూ, మద్యం సీసాలూ ఎలా వచ్చి పడు తున్నాయో నాకు అంతు పట్టడంలేదు. నిన్న సాయం కాలమే కమీషనర్ నాకు తలవాచే టట్టుగా చీవాట్లు పెట్టాడు.

"నువు యిన్స్పెక్టర్ వుద్యోగానికి అర్హుడవు కాదు! ఎవరో శిఫారసు చేస్తే యీ డిపార్ట్ మెంట్‌లోకి వచ్చి పడివుంటావు! ప్చ్......"అన్నాడు కమీషనర్.

మంచి గొడ్డుకో దెబ్బ. మంచి మనిషికో మాట చాలునంటారు పెద్దలు. నేను ఎంత కస్టమ్స్ సర్వీస్‌లో వున్నా నా చర్మంయింకా బిరుసెక్కలేదు. వర్షం చినుకులను దులిపేసుకునే దున్నపోతులాగా ప్రవర్తించలేకపోయాను.

"వెళ్ళు! మనంవున్నది అటు మహారాష్ట్ర. యిటు తమిళనాడు. మూడోవైపు కర్నాటక రాష్ట్రాల సరిహద్దు మధ్యప్రాంతం. విదేశీవాచీలు ప్రధాన నగరాలైన బొంబాయి, మద్రాసు, బెంగుళూర్‌ల నుండి వచ్చేవీలుంది. అలాగే మిగతా దొంగ సరుకులు కూడానూ. నువు యింత వరకూ ఈ ప్రాంతంలో వున్న పెద్ద తలకాయనే పట్టు కోలేకపోయావు. వెళ్ళు....వెళ్ళి సమర్ధవంతంగా పని చేయడం నేర్చుకో! తినడం, సుఖపడటం ఒక్కటే కాదు మనిషికి ముఖ్యం."

తలూపాను. ఆయనకు సలాంకొట్టి మరో అర గంట వరకూ ఘరో పాఠం చెప్పించుకుని తలవాచి పోయాక యివతల పడ్డాను. ఒళ్ళు మండుకు పోతుంది. స్మగ్లర్స్ మీదకాదు. స్మగ్లింగ్‌ను చట్టబద్ధం చేయనందుకు. దేశంలోకి వచ్చిపడే సామాను ఎటూ రాక తప్పడంలేదు ఎన్నికట్టుదిట్టాలున్నా అక్రమరవాణా వ్యవస్థనూ అడ్డు కోపడం అసాధ్యం. ప్రజల అండదండలు పుష్కలంగా లభించేవ్యవస్థ అది.

విసురుగా మోటార్ సైకిలు స్టార్ట్ చేశాను. దుమ్ము రేగింది. సరిహద్దు ప్రాంతం కావడం వలన రాష్ట్ర ప్రభుత్వం అంతగా పట్టించుకోని వెనకబడిన ప్రాంతం యిది. కన్నడం, అటూయిటూ కాని హిందీ, తమిళమూ యిక్కడ వినిపిస్తాయి. అన్ని యాసలూ కలసిన మిశ్రమ భాష కూడా వినిపిస్తూంటూంది.

మోటార్ సైకిల్ వూళ్ళో ఆపాను. రచ్చబండవద్ద చేరిన గ్రామస్తులు నన్ను తేరిపార చూశారు. ఇద్దరు ముగ్గురు గుంపులోంచి అటుప్రక్కకు జారుకున్నారు. వాళ్ళకు నేనెవర్నో, లాఠీ దెబ్బలు ఎలా తగిలించగలనో బాగా తెలిసి వుంటుంది. విదేశీ సిగరెట్లు అమ్ముతూ వొకసారి దొరికిపోయారు.

గుంపును పరిశీలించుకుంటూ తిరిగి మోటార్ సైకిలును పోనిచ్చాను. గ్రామం వెలుపల దుమ్ము కొట్టుకుపోయిన పంటపొలాలూ వాటికి అవతలగా పంపుషెడ్డూ వున్నాయి. షెడ్డులోంచి పంపుచేస్తోన్న శబ్దం వస్తోంది. వున్నట్టుండి పంపు పనిచేయడం ఆగిపోయింది.

మోటర్ సైకిలు ఆపిగట్టుమీద కాలానుకున్నాను. షెడ్డులోంచి కామయ్య తాత యివతలకి రావాలి. అతడు నన్ను ఆప్యాయంగా పలకరిస్తాడు. నిముషాలు గడుస్తున్నాయి కానీ.... తాత యివతలకి రాలేదు. తాత ఎందుకు రాలేదు? చుట్టకాల్చుకుంటూ అక్కడవుండిపోయడా! మోటర్ సైకిలుకు స్టాండ్ వేసిపొలంగట్టు మీద నడవసాగాను. అవతల ప్రక్క చెరకు తోటలో చప్పుడవుతోంది. ఆకులను వొత్తిగించుకుంటూ ఎవరో పరుగెత్తుతున్నారు.

గట్టుమీద పరుగెత్తాను పొలాలు నీళ్ళతో తడిసివున్నాయి.

పంపు షెడ్డూ తలుపు తెరచే వుంది. గుమ్మం లోంచి లోపలకు చూశాను. చటుక్కున లోపలకు గెంతాను. కామయ్య తాత కుప్పకూలిపోయివున్నాడు. అతడిని వెల్లకితలాప డకో బెట్టి నాడి చూశాను. నాడి బలహీనంగా కొట్టుకుంటోంది. అతడి తలమీద వుండవలసిన తలపాగా మెడకు చుట్ట బెట్టివుంది. పాగా తప్పించాను.

నా మోటర్ సైకిలు శబ్దం విని మోటర్ ఆపిపారి పోయారు.

కామయ్య తాత మెల్లిగా కదులు తున్నాడు కుండలోంచి చల్లటి నీళ్ళు తీసి అతడి మొహంమీద చల్లాను. అతడు కళ్ళు తెరిచాడు.

"సత్యం బాబు! నువ్వా?" అడిగాడు కామయ్య తాత.

తలూపి అతడిచేత మంచినీళ్ళు తాగించాను. అతడు మెల్లగా లేవ బోయాడు. సాయం పట్టి అతడిని గోడకు చేర్చాను.

"ఎవరు తాతా వాళ్ళు?" అడిగాను.

"ఎవరో తెలియదు బాబు! నాకంటె ముందే యీషెడ్డులో ప్రవేశించి మోటార్ పెట్టారు. వాళ్ళు గంజాయి తాగుతున్నారు. మా మనవడు వచ్చాడేమోనని పిలుచుకుంటూ షెడ్డు లోపలికి వచ్చాను. వాళ్ళు యిద్దరున్నారు. ఒకడు నల్లగా తుమ్మ మొద్దులాగా వున్నాడు. మాసినగడ్డం. పెద్ద మీసాలు. వాడు నామీద పడ్డాడు. తలపాగాలాగి నా మెడకు చుట్టాడు. రెండోవాడు చామనచాయగా వున్నాడు. ఒక మాదిరి లావుగా వున్నాడు. చింపిరి జుత్తు. ఇద్దరి చేతుల్లోనూ చిన్న చిన్న గొట్టాలున్నాయి. షెడ్డులో పొగ కమ్ముతోంది. ఇద్దరూ గొట్టాలు ప్రక్కగా వుంచి నన్ను పట్టుకున్నారు. తలపాగా వొత్తిడికి నాకు స్పృహ తప్పి పోయిందనుకుంటాను" అన్నాడు కామయ్య తాత.

చెరకు తోటల వైపు చూశాను. కామయ్య తాతను స్పృహతప్పించిన వాళ్ళు అటు ప్రక్కనే మాయమై పోయారు. వాళ్ళు గంజాయి పీల్చారు. వాళ్ళకు గంజాయి ఎక్కడిది? ఈ ప్రాంతంలో గంజాయి స్మగ్లింగ్ అరికట్టాం. రెండేళ్ల తర్వాత యిక్కడ గంజాయి కనిపించింది.

తల విదిలించాను. మనుషులు బాగుపడటానికి మార్గాలు వెతుక్కోరు. కాని.....చెడి పోవడానికి ఎంచుకుంటారు. నేలమీద చూశాను. కాగితం పొట్లం కనిపించింది. అందుకుని చూశాను. గంజాయి పొడుం. దాని ప్రక్కగా నేలమీద నిప్పు మీద ఏర్పడే బూడిద పడివుంది. గంజాయి పొట్లం కట్టిన కాగితం చూశాను. తమిళం కాగితం. ఏదో వారపత్రికలోని ముక్క! నాకు కొద్దిగా తమిళం వచ్చును. పత్రిక పేరు ఎక్కడయినా కనిపిస్తుందేమోనని చూశాను. కాగితం ముక్కలో పత్రిక పేరు కనిపించలేదు.

కామయ్య తాత మోటర్ పెట్టాడు.

"తాతా! నువు వాళ్ళ కంట పడితే యీసారి


ప్రమాదం వస్తుంది! జాగ్రత్తగా వుండు!" అన్నాను.

కామయ్య తాత నవ్వి. మూలనున్న కర్ర అందుకున్నాడు. "వాళ్ళు అకస్మాత్తుగా మీద పడ్డారు బాబు! నా చేతిలో కర్రవుంటేనా వాళ్లిద్దరికీ యీ ముసలాడు జవాబు చెబుతాడు!" అన్నాడు.

నవ్వి గంజాయి పొట్లం జేబులో వేసుకుని షెడ్డులోంచి బయటపడ్డాను. మోటార్ సైకిల్ వెనక్కి తిరిగి బయలుదేరింది. అవతలి వీధిలోకి దారి తీశాను. 'రఘునాథ పాడి ' యింటి ముందాపాను.

## 2

ఎత్తరుగుల మండువాలోగిలి రఘునాద పాడిది. అతడు ఒరిస్సానుండి యిక్కడికి వచ్చి



స్థిరపడ్డాడు. ఈ ప్రాంతంలో పొలాలు కొనుక్కుని వ్యవసాయం చేయిస్తాడు. కామయ్య తాత అతడికి. మక్తాకు వ్యవసాయం చేసిపెడతాడు.

మోటార్ సైకిలుకు స్టాండ్ వేసి మెట్లెక్కాను. కాలింగ్ బెల్ నొక్కాను. పనివాడు తలుపు తెరచాడు.

"లోపలికి వెళ్ళండి బాబూ. అయ్యగారు రాత పనిలో వున్నారు." అన్నాడు పనివాడు. పాడి ఆఫీసు గదిలో ప్రవేశించాను.


"రండి సత్యంగారూ "అన్నాడు పాడి. కిళ్ళీ తుంపరలు పడనంత దూరంలో కుర్చీలో కూర్చున్నాను. పాతపత్రికలందుకుని పుస్తకాల బీరువాలో పెట్టాడు.

"నాకు తెలుసు మీ యిబ్బంది! ఈ పాడు అలవాటు నాకు తప్పడం లేదు ఇన్స్పెక్టరుగారు!"

నవ్వి వూరుకున్నాను. ఒరిస్సా వారికి ఖారా కిళ్ళీలూ, గుడాకూ ప్రాణం.

"కామయ్య తాత మీద ఎవరో యిద్దరు దుర్మార్గులు దాడి చేశారు. "అంటూ పొలంలో జరిగిన విషయం వివరించి చెప్పాను.

రఘునాధ పాడి నిర్ఘాంత పోయాడు. హుంకరించాడు.



"వాళ్ళకు ఎంత ధైర్యం? రాస్కెల్స్! వాళ్లు ఎవరో తెలిస్తే బాగుండేది"

"ఏం చేస్తారు?" అడిగాను.

"కాల్చి పారేస్తాను. నాతోనే వెటకారమా?"

"కామయ్య మీద ఏమీ ప్రయోజనం లేకుండానే మీదపడి వూపిరాడకుండా చేశారు. అతడిప్పుడు వాళ్ళను గుర్తుపట్టే ప్రమాదం కూడా వుంది కదా. ఆ విషయం దుండగులు వూహించి ప్రాణాలు తీయవచ్చునేమో!"

"అలా జరగనివ్వను! "ఆయన మొహం ఎర్రబడింది.

"వాళ్ళు గంజాయి పీల్చుతున్నారు. ఈ ప్రాంతంలో గంజాయి తాగడం పూర్తిగా తగ్గిపోయింది. అసలు రెండేళ్ళ నుండి గంజాయి యిటురావడం లేదు. ఈ ప్రాంతంలో ఎక్కడో గంజాయి మొక్కలు పెంచుతున్నట్టు నా అనుమానం! మీరేమంటారు?"

"ఏమంటాను? చాల ఆశ్చర్యం అంటాను!"

"అలాకాదు. మీకు యీచుట్టు ప్రక్కల పంటల గురించీ, భూముల గురించీ తెలిసే వుంటుంది. గంజాయి మొక్కలు పెరగడానికి యీప్రాంతం అనువుగా వుంటుందా?"

"ఏం చెప్పగలను. గంజాయితో నాకు అంతగా అనుభవం లేదు!" ఆయన రాసు కోవడం ఆపి 'ముప్పయి రోజులలో తమిళభాష' పుస్తకం అందుకున్నాడు. ఇంగ్లీషు ద్వారా తమిళం నేర్చుకునే

పేలున్న పుస్తకం అది. పుటలు తిరగవేస్తున్నాడు పా డి లేవబోయాను

ఆయన వారిస్తున్నట్టుగా చెయ్యి ఎత్తి "అదేమిటి యిన్స్పెక్టర్ గారూ! టీ తాగ కుండా వెళ్లిపోతారా? " అన్నాడు.

"చాల పనులున్నాయి. మరల వచ్చినపుడు తాగుతానులెండి?"

పనివాడు టీ కప్పులతో రానే వచ్చాడు.

"తమిళ పత్రికలు తీసుకు వెళ్తారా? కొత్త సంచికలు వచ్చాయి!"

టీ తాగుతూ తలూపాను. ఆయన కప్‌బోర్డ్ తెరచి పత్రికలు తీశారు. కుముదం పత్రికలు రెండూ. ఆనంద్ వికటన్ పత్రికలు రెండూ వరస సంచికలు అవి. ఈ ప్రాంతానికి తపాలా సౌకర్యం చాల బలహీనంగా వుంటుంది. నెలలో రెండు సార్లు మాత్రమే టపావస్తుంది. నేను తమిళం నేర్చుకున్నాను. నన్ను చూచి రఘునాద్ పా డి కూడా మొదలు పెట్టాడు. నన్నుదాటి పోయి ఆయన పత్రికలు చదివేస్తున్నాడు. యిక యీ ప్రాంతంలో ఎవరూ తెప్పించని పత్రికలు ఆ రెండునూ.

అసలు ఈ ప్రాంతాల టపాలో పత్రికలే తెప్పించుకోరు.

ఆయనకు కృతజ్ఞతలు చెప్పుకుని లేవబోయాను.

"కామయ్యకు రక్షణ ఏర్పాటు చేస్తాను. మీరేమీ కంగారు పడవద్దు!"

"నాకెందుకు కంగారు? అతడు మీ మనిషి! అతడికేం జరిగినా చటుక్కున మిమ్మల్నే కదా అంటారు!"

"అవునవును"


నేను ఆయింట్లోంచి బయటపడ్డాను. నా మనసు గంజాయి మొక్కల మీదకు వెళ్ళింది. టాంకులో పెట్రోలు చూసుకున్నాను. చక్కర్ కొట్టడానికి నిర్ణయించుకున్నాను. ఎక్కడా వుబుసుపోకపోతే చక్కటి కాలక్షేపానికి పత్రికలున్నాయి. అటు బాషా వస్తుంది. యిటు బోర్ కొట్టకుండా తప్పిపోతుంది.

తిరిగి గ్రామం పొలి మేరల్లోకి వాహనం పోనిచ్చాను.

నాకు గంజాయి మొక్కలతో పరిచయం వుంది. పొలాలు తిరుగుతున్నాను. ఎండ గీరెత్తి పోతుంది. మోటార్ సైకిలు చుర్రుమని కాలుతోంది. దుమ్ము కొట్టుకుపోయివుంది సైకిలు. రెండు గంటలకు పైగా తిరిగాను మరి!

సిద్రగన్నేరు చెట్టు కింద సైకిలు ఆపాను. స్టాండ్ వేసి చెట్టు[illegible]కు చేర[illegible]పడి సిలబడ్డాను. పత్రిక తిరగ వేయబోయాను నాముందు దబ్బున శబ్దమయింది. [illegible]వుపాటి తుమ్మమొద్దులాంటి ఆకారం. గడ్డం మాసివుంది. వాడి చేతిలోని కత్తి ఆకులమధ్య ఎండపొడ తగిలి చళుక్‌మంది. ప్రక్కకు తప్పుకోబోయాను. విశాలమైన ప్రమాను అడ్డం వచ్చింది

అతడు కత్తితో నా మీదకు దూకాడు. కత్తి నన్ను చీల్చెయ్యబోయి ఆగింది. నా చేతిలో కత్తివున్న అతడి చేతిని అడ్డుకున్నాను. పత్రికను కిందకు జారబెట్టి రెండో చేత్తో బలంగా మొహం మీద గుద్దాను.




ఆ దెబ్బను అతడు ఎదురు చూడలేదు. కత్తి నాకు గుచ్చుకుపోయి తీరుతుందనే నమ్మాడు. మొహం మీద తగిలిన దెబ్బకు వెనక్కి తుళ్ళాడు. నాకు ఆ అవకాశం చాలును. కత్తి వున్న అతడి చేతిని మెలితిప్పాను. భుజం మీద బలంగా ఒక్కటిచ్చాను. కత్తి కింద పడింది. బంతి గిన్నెకీలు మీద తగిలిందేమో అతడికి నషాళం అంటుకుపోయింది. ఎక్కడ తన్నుతోందీ చూడకుండా బూటు కాలితో ఒక్కటిచ్చాను. వెనక్కి మొగ్గవేసి పడ్డాడు. పడినవాడు కిందకు దొర్లిపోయి పొలంలో పడ్డాడు. పడినవాడు ఎలా బలం కూడా గట్టుకున్నాడో లేచి పరుగెత్తాడు.

ఆశ్చర్యంలోంచి తేరుకుని ముందుకు పరుగెత్తబోయాను. అతడు చెరకు తోటలో పడి మాయమయ్యాడు. మరుక్షణంలో అటు ప్రక్క స్కూటర్ బయలుదేరిన చప్పుడయింది.

నేలమీద నుండి పుస్తకం అందుకుంటూ పైకి చూశాను. అతడు నా రాక గమనించి ఈ చెట్టుమీద కాచుకున్నాడు. నేను ఆదమరవుగా వున్నప్పుడు నన్ను అంతం చేయాలనుకున్నాడు. కామయ్య తాతను ఎదుర్కొన్న యిద్దరి లోను యితడొకడు. రెండోవాడు ఏమయాడు? రెండోవాడుకూడా నేను ఆదమరవుగా వున్న సమయంలో మీద పడివుంటే నాకుచావు తప్పేది కాదు.

రెండోవాడిని అసలు దుర్మార్గుడు ఎటో పంపించాడన్నమాట!

నాకు బుర్ర లో తళుక్కుమంది. గంజాయి మొక్కలు యీ సమీపంలో ఎదుగుతు న్నాయా? లేకపోతే యీ ప్రాంతంలోనే అతడు ఎందుకు కాచుకునుండి నా మీద దాడి చేసి వుంటాడు? చెట్టు ఎక్కాను. మెడలోంచి బైనాక్యులర్స్ తీసి సరి చూసుకున్నాను. చుట్టూ చూస్తున్నాను.

రెండు అర్ధవృత్తాకారాలలో పంట పొలాల దృశ్యం మనోహరంగా కనిపిస్తోంది. వరి చేలు. చెరకు తోటలూ పొగాకు నారూ పచ్చి మిరప మడులూ. జనపచేలూ ప్రకృతికి మరింత అందం సమకూర్చు తున్నాయి. ప్రత్యేకంగా పండిస్తున్న గంజాయి పంట ఎక్కడా లేదు. మరో పంటలో కలగలిపి పండిస్తూంటే తప్ప!

నిట్టూర్చి చెట్టుదిగాను. నిశ్చింతగా పత్రిక తిరగ వేస్తున్నాను.

## 3

చుట్టూ వున్న పొల్లాలో కీచురాళ్ళు అరుస్తున్నాయి. చీకట్లో ప్రకృతి మూగ బోయి గొంతు రప్పించుకోవడం కోసం శ్రమిస్తోన్నట్టుగా వుంది వాటి అరుపు! చెట్లకింద పొలంగట్ల మీదా ఏవేవో జరజర పాకు తోన్నట్టుగా చప్పుళ్ళు. ఊరికి చివర వున్న గుడిసెలలో అదీ వొక గుడిసె మసిలాంటి చీకట్లో కప్పబడి పోయింది గుడిసె నేలబారుగా వున్న గుమ్మంలో చిన్న గుడ్డి దీపం వెలుగు తోంది.

గడ్డిమేటు చాటు నుండి నక్కి నక్కి చూస్తున్నాను. కామయ్యతాత గుడిసెలో దగ్గుతున్నాడు. పడమటికి తిరిగిన వయసు. విశ్రాంతిలేని బతుకు! వైద్యం చేయించు కోలేని అసమర్ధత.

కీచురాళ్ళు అగిపోయాయి. నాకు శబ్దం వినివిని తెరపి చిక్కినట్టుగా అయింది. చెవులో రగొప్పి వింటున్నాను. నావూహ నిజమే అయితే ఈ రాత్రికి కామయ్య తాత యిక దగ్గేపనివుండదు. శ్వాస నాళాల్లో చివరివూపిరి తరంగం లోపలే ఆగిపోయి తీరాలి.

కాని అలా జరగకూడదు. ఎరను తినకుండానే పులిని పట్టుకోగలగాలి. ఎర చచ్చిపోతే ఫలితం తక్కువగా వుంటుంది. యీ ప్రాంతంలో గంజాయి మొక్కలు పెంచేవాళ్ళూ. అక్రమంగా విదేశీ సరకులు పంపిణీ లో వుంచేవాళ్ళూ ఒకరేనని నామనసు చెబుతోంది.

ఎక్కడో ఎండువుల్ల విరిగింది. నాకు కుడివైపున మామిడి చెట్లక్రింద 'హుష్' అని గుసగుస వినిపించింది. చీకటికి అలవాటు పడిన నాకళ్ళకు రెండు ఆకారాలు కనిపిస్తోన్నాయి. నల్లతుమ్మ మొద్దూ

అంతకంచే కొద్దిగా తక్కువ లావువున్న మొద్దూ కలసివస్తున్నాయి.

వాళ్ళే నాకు కావలసినవాళ్ళు. నా పాలిట కాదు కాని కామయ్య తాత పాలిట యమకింకరులు! ఒక కింకురుడు కాలు కుంటుతున్నాడు.

ఇద్దరూ గుడిసెవద్దకు చేరుకున్నారు.

కామయ్యతాత దగ్గాడు. ఇద్దరూ గుమ్మానికి కడ్డంగా నిలబడ్డారు. గుడ్డి దీపంవెలుతురులో రెండు స్తంభాలు నిలబడినట్టుగా నిలబడ్డారు. ముందుకు కదిలారు.

కదలకండి! చేతులెత్తండి! అరిచాను.

యమకింకరులు వెనక్కి తిరగబోయారు. పిస్తోలు పైకి పేల్చాను. ప్లావ్ అంది.

సైలెన్సర్ అమర్చాను. మీరు చచ్చినా కూడా ఏమీ చప్పుడవదు. వాళ్ళు మాట్లాడకుండా చేతులెత్తారు.


'మీచేతుల్లోని కత్తులు పారెయ్యండి!' అన్నాను.

ఒక కత్తి కిం ద పడింది.

వూ ! రెండో కత్తి!'

రెండో కత్తి చివ్వున గాల్లోకి లేచింది. తుమ్మమొద్దు లాగా వున్న కింకరుడు కెవ్వుమని అరచాడు. రెండోవాడు ముందుకు తుళ్ళుతున్న తుమ్మమొద్దును అడ్డంపెట్టుకుని నిలబడ్డాడు.

తుమ్మమొద్దు కింకరుడు మూలగడానికి కూడా వోపిక లేక నిస్త్రాన పడిపోయాడు. అంతా




క్షణాలలో నిర్ధారణ చేసుకున్నాడు రెండోవాడు.

ఆశ్చర్యపోయాను. రెండోవాడు తనను తాను రక్షించుకోవడానికి మొదటివాడిని బలిపెడతాడని అనుకోలేదు. కత్తి దూసుకువచ్చింది. నా చేతులోని పిస్తోలును ఎగరగొట్టింది. నేను చటుక్కున వంగి పిస్తోలందుకుంటూ అతడిని చూశాను. అతడు పక్కకు గెంతి చీకట్లోకి పరుగెత్తాడు. నేను పిస్తోలుతో పరుగెత్తాను.

కామయ్య తాత గుడిసెలోంచి దగ్గుతున్నాడు. బహుశా అతడు నిద్రలో దగ్గుతూ వుండి వుండవచ్చును. లేకపోతే యీ అలికిడికి అయటకు వచ్చేవాడే! చీకట్లోకి నేను పరుగెత్తాను. రెండో యమకింకరుడు పరుగెత్తుతోన్నట్టుగా చప్పుడవుతోంది చెట్లకింద పరుగెత్తు తున్నాం. ఎండుపుల్లలూ ఎండుటాకులూ విరిగి పెళపెళ చప్పుడవుతున్నాయి.

స్కూటర్ స్టార్టయింది. ఆదిశగా పిస్తోలు పేల్చాను. ఖంగుమన్నది. నా గురి తప్పలేదన్న మాట. స్కూటర్‌కి తగిలింది బులెట్. మరల పేల్చాను. ఈ సారి కెవ్వుమన్నాడు యమకింకరుడు. నేను ముందుకు పరుగెత్తాను.

స్కూటర్ ముందుకు కదిలింది. మరల పేల్చాను. స్కూటర్ పారిపోతోంది. యమకింకరుడికి బులెట్ తగిలింది. ఎక్కడ తగిలిందో తెలియదు. నేను యిటుతిరిగి నా వాహనం వద్దకు వచ్చాను. గడ్డికప్పిన వాహనాన్ని నడిపించి బయల్దేరతీశాను.

కామయ్య తాత యింకా దగ్గుతూనే వున్నాడు. గుమ్మం వద్ద తుమ్మ మొద్దు యమ కింకరుడు పడిపోయే వున్నాడు. గుడ్డిదీపం యింకా వెలుగుతూనే వుంది. వాహనాన్ని చీకట్లో వురికించాను. దూరంగా స్కూటర్ చప్పుడవుతోంది. హెడ్‌లైట్ వెలుగులో స్కూటర్ యింకా కనిపించడంలేదు.

గుడిసెలమధ్య నుంచి మోటారు సైకిల్ వెళ్తోంది. ఆరు బయట నిద్రపోతూన్న వాళ్ళు లేచి కూర్చుంటున్నారు. వూరక్కుకలు నా వెంట




పడ్డాయి. గుడిసెలమధ్య దారికడ్డంగా పశువులను కట్టేశారు. మోటర్‌సైకిల్‌ను చుట్టుతిప్పి బాటమీదకు తెచ్చాను.

ఎక్కడా స్కూటర్ అలికిడిలేదు. చుట్టూ తిరిగాను. వ్యర్థ ప్రయత్నం. నేలమీద చూచాను. నాకళ్ళు తళతళలాడాయి. మట్టిబాటమీద రక్తపు బొట్లు రాలివున్నాయి. వేలితో తాకిచూశాను. జిగటగా తగిలింది. రక్తపుబొట్ల వెంబడే మోటారు సైకిల్‌ను పోనిచ్చాను. బొట్ల పక్కనే టైర్ గుర్తులున్నాయి.

వూరుదాటి చాలదూరం వచ్చేశాను. గాయం తగిలిన యమకింకరుడు బతికేవున్నాడా? బతికి వుండక పోతే టైర్‌గుర్తులు, వాటి వెంబడి రాలిన రక్తపుబొట్లు ఎలావస్తాయి?

పొలాలు అడ్డం వస్తున్నాయి. స్కూటర్ మనిషిగానీ, రక్తపుబొట్లుగానీ, టైర్ గుర్తులు కానీ కనిపించడం మానేశాయి. కోతకోసిన పొలాల్లో టైర్ గుర్తులు యింత కటిక చీకట్లో ఎక్కడ దొరుకుతాయి? పొలం గట్టు ఎక్కి చూచాను. చట్టుక్కున వంగి పొలంలోంచి మోడులాగి వాసన చూశాను.

గంజాయి మొక్క!

పంట కోసేశారు. యమకింకరు లిద్దరూ శాంపిల్‌గా షెడ్డులో దూరి గంజాయి పీల్చారన్నమాట! వాళ్లిదరూ ఆషెడ్డుకేం రావడం ఏం!

ఎక్కడో దబ్బున శబ్దమయింది. అటుపరుగెత్తాను. అదేంశబ్దమో నాకు తెలుస్తూనేవుంది. ఎత్తయిన మట్టిదిబ్బచాటున స్కూటర్ తిరగబడివుంది. బులెట్ దెబ్బతిన్న యమకింకరుడు వెల్లికితలా కింద పడివున్నాడు. స్కూటర్ అతడి మీదనే తిరగబడి వుంది.

అతడి ముక్కువద్ద వేలుంచి చూశాను. వూపిరి తగల లేదు.

కామయ్య తాత చేతులు జోడించి నిలబడ్డాడు. నేను అతడి చేతులు పట్టుకొని, "తాతయ్యా, నీకంటే చిన్నవాడిని నాకు నీవు చేతులు జోడించడం ఏమీ బాగుండలేదు!" అన్నాను.

రఘునాద్ పాడి నవ్వి, "సత్యంగారు! రాత్రి మీరే లేకపోతే యీ పాటికి కామయ్య తాత చచ్చిపోయి వుండేవాడు. నా పొలం మక్తాకు యిచ్చిననేరానికి యీ కామయ్య మరణం నన్ను జెయిలు పాలయినా చేసేది. వురికంబ మైనా ఎక్కించేది!" అన్నాడు.

కామయ్య తాత, నేనూ నవ్వేశాం.

"అతడికీపాటికి స్పృహవచ్చేవుంటుంది. ఆస్పత్రికి వెళ్దామా?" అన్నాను.

వాళ్ళిద్దరూ బయల్దేరారు. మొత్తంముగ్గురమూ కలిసి జీపులో ఆసుపత్రి చేరుకున్నాం. కత్తిపోటు తిన్న తుమ్మ మొద్దుగాడు అప్పటికి తేరుకున్నాడు. నన్నుచూచి మొహం అటు తిప్పుకున్నాడు.

"ఎవరునువ్వు? కామయ్యమీద ఎందుకు దాడిచేశావు? అసలు ఆ పంపుషెడ్డులోకి ఎలా రాగలిగావు? " అడిగాడు పాడి.

పోలీస్ కానిస్టేబుల్సు ఆయన వాలకం గమనిస్తున్నారు. నేనూ కామయ్య తుమ్మ మొద్దునే చూస్తున్నాం. వాడు పెదవి విప్పలేదు.

"నీ పేరేమిటి? నిన్ను కత్తితో పొడిచిన రెండోవాడిపేరేమిటి?" అడిగాడు పాడి తిరిగి.

"గంజాయి మొక్కలు ఎవరు పెంచారు?"

అన్నింటికీ వాడు మూగనోముపట్టాడు.

"ఏంచేద్దాం. వీడిని కోర్టుకు వేయిద్దాం! అక్కడే విషయాలు తెలుస్తాయి" అన్నాడు పాడి.

వార్డ్ బాయ్ మావైపు పరుగెత్తుకువచ్చాడు.

"సార్ ఇన్‌స్పెక్టర్ సత్యంగారు మీరేనా?" అడిగాడు వార్డ్‌బాయ్.

"అవును ఏం?" అన్నాను.

"మీకోసం పోలీస్ కమీషనర్‌గారు ఫోన్ చేశారు సార్!"

"టెలిఫోన్ చూపిస్తావా?"అడిగాను.

వార్డ్‌బాయ్ దారి తీశాడు.

"నమస్కారంసార్! "అన్నాను ఫోన్‌లో.

"సత్యం! రేపురాత్రికి వస్తున్నా. నా దగ్గరకురా! విషయాలు తెలుస్తాయి".

"అలాగేసార్! యిప్పుడు బయల్దేరివస్తాను."

"ఆస్పత్రిలోవున్నవాడు శంకర్ అని తమిళనాడులో దొంగతనాలు చేసి యిటు మన సరిహద్దులోకి పారిపోయివచ్చాడు. అతడి రికార్డ్ మన దగ్గరకు వచ్చింది. యిక నువు ఆటే శ్రమపడక!"

నవ్వి రిసీవర్‌ను క్రెడిల్‌చేసి తిరిగి బెడ్ వద్దకు వచ్చాను.

తుమ్మమొద్దు నిద్ర కాబోలు నటిస్తున్నాడు. రఘునాధపాడి బెడ్‌కి దూరంగ కిటికీవద్ద నిలబడి వున్నాడు. కామయ్యతాత ఆయనకి దగ్గరగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

శంకర్‌ని కదిపిచూశాను. వాడు కదలలేదు.

"కమిషనర్‌గారివద్దకు వెళ్లి వస్తాను!" అన్నాను పాడినిచూచి. ఆయన తలూపి "జీపులో డ్రాప్ చేస్తాను!" అన్నాడు

ఆంధ్ర ప్రదేశ్‌కీ, మహారాష్ట్రకీ మధ్యలో వున్న సరిహద్దుప్రాంతం అది. చీకట్లో మా గస్తీకేంద్రం కప్పబడి పోయివుంది. వూరిమధ్యలో రఘునాధపాడి యింటిమీద దీపం వెలుగుతూంది. ఈ గ్రామానికి మూడు పక్కలా మూడురాష్ట్రాల అంచులూ తగులుతున్నాయి.

మోటార్‌సైకిలుమీద సిద్ధంగా కూర్చున్నాను. చేతిలో నిప్పులుకక్కడానికి సిద్ధంగావుంది పిస్తోలు కమీషనర్‌గారికి అందిన సమాచారమే నిజమైనదైతే మహారాష్ట్రనుండి విదేశీ వాచీలు, రేడియోసెట్లూ, టేపురికార్డర్‌లూ, వీడియోకాసెట్ రికార్డర్లూ, ఎన్నో నీలిచిత్రాల కాసెట్లు, బంగారంబిస్కెట్లూ—యివన్నీ ఒక బొగ్గుల లారీలో వస్తున్నాయి. లారీపేరు జై సంతోషీమాత. ఎ.పి.ఎం. 4978.


కానిస్టేబుల్స్ దూరదూరంగా పొదలలో సర్దుకున్నారు. సెర్చిలైటు కూడా సిద్ధంగావుంది. రైఫిళ్ళు గర్జించడానికి సిద్ధంగావున్నాయి.

చీకట్లో సమయం గడవడంలేదు. రోడ్డు, చుట్టూ వున్న అడవీ నిర్మానుష్యంగా నిశ్శబ్దంగా వున్నాయి. ఎక్కడో ఆకురాలినసప్పుడో, గూట్లో పక్షి కదులుతోన్న చప్పుడో అవుతోంది.

పెన్ టార్చ్ వెలిగించి హేండిల్‌బార్‌మీద వుంచాను. లగేజీబూట్‌లోంచి 'కుముదం' పత్రిక తీశాను. పుటలుతిరగవేస్తున్నాను. తిరగవేస్తున్నానేకాని చెవులు మాత్రం పదునుగానే పని చేస్తోన్నాయి.

క్షణాలు గంటల్లోకిమారడానికి చాల సమయం పడుతోంది. పత్రిక పూర్తయింది. 'ఆనంద్ వికటన్' తీశాను.

చెట్లమధ్యచప్పుడయింది. ఎండుపుల్లలు విరుగుతున్నాయి. ఆకులమీద అడుగులచప్పుడు స్పష్టంగా వినిపిస్తోంది. పత్రిక బూట్‌లోవుంచి నిట్టూర్చాను. సర్వసన్నద్ధంగా నిలబడి చప్పుడు వైపు చూస్తున్నాను.



ఈసారి చప్పుడు రెండు వైపుల నుండి వస్తోంది. పోలీస్‌కానిస్టేబుల్సు వూపిరి జిగబట్టివుంచారు. రైఫిళ్ళను పొజిషనులోకి తెచ్చుకుంటున్నట్టుగా గాలిలో అలికిడయింది. చప్పుళ్ళు క్రమంగా మా ఎదుటవున్నరోడ్డుమీదకువచ్చాయి.

రెండు ఆకారాలు వంగి వంగినడుస్తోన్నాయి. వాటిమూపులమీద గోనెసంచులమూటలున్నాయి. సెర్చిలైటు వెలిగింది. ఆ ప్రాంతమంతా సూర్యుడు వుదయించినట్టయింది. వెలుగులో చెట్టూ.చేమా. మనుషులూ. రైఫిళ్ళూ తళతళ–

మా అందరికళ్ళూ రెండు ఆకారాలమీద అతుక్కుపోయాయి. లైటు వెలుగుకు వాళ్లిదరూ నిర్ఘాంతపోయారు. వాళ్ళ భుజాలమీదనుంచి రెండు మూటలూ కిందపడ్డాయి. బొగ్గులు కాబోలు గలగలలాడాయి. వసి రేగింది.

ఇద్దరు కానిస్టేబుల్స్ వాళ్ళవైపు రైఫిళ్ళు గురి పెట్టుకుంటు · ముందుకు వెళ్ళారు.

వాళ్ళిదరూ అమాయకంగా చూశారు.

'చేతులెత్తండి నాయళ్లాలారా! ఎవర్రామీరు?' అరిచారు కానిస్టేబుళ్ళు.

'బొగ్గులమ్ముకుంటాం బాబయ్యా! పగలు తెచ్చుకుంటే పన్ను కట్టాల!' అన్నాడు ఒకడు.

వాళ్ళిద్దరూ చాల మోటుగా వున్నారు.

'బొగ్గులా? నీయాల్ది!"ఒక కానిస్టేబులు ఒస్తాను తన్ని కత్తితో చకచక తాళ్ళు కత్తిరించాడు. తర్వాత రెండు చేతులతో ఒస్తాను తిరగగొట్టాడు. నేలమీద బొగ్గు లు రాలాయి. బొగ్గులమధ్యలో విదేశీ వాచీల పాకెట్లున్నాయి. రెండో ఒస్తా తెరచుకుంది. యీలోన విదేశీ మద్యం సీసాలున్నాయి. అన్నీ జానీవాకర్ సీసాలే!

కానిస్టేబులు ఒస్తాలోంచి యింకా కాసెట్లు తీశాడు.

ఒస్తాలు మోసుకు వచ్చినవాళ్ళు బిత్తరబోయారు. తర్వాత మావాళ్ళు వాళిద్దరిమీద పడి దుస్తులు వెతికారు. ఒకడి జేబులోంచి రంగు రంగుల కాగితం బయటపడింది. జానీవాకర్ సీసా ఆకారంలో కత్తిరించిన రంగుల బొమ్మ వుంది. రెండో ప్రక అర్ధనగ్నంగావున్న స్మిత వుంది.

'ఎక్కడివి యివి?' అడిగాను.

వెళ్ళు పెదవి విప్పలేదు.

రంగులబొమ్మను పరిశీలించి చూశాను. సీసా ఆకారంలో కత్తిరించిన ముక్కలో ఒక చివర అక్షరం వుంది. అక్షరం ఏమిటో నాకు స్పష్టంగా తెలుసు. చటుక్కున మోటర్ సైకిలు బుట్టలోంచి కముదం పత్రిక తీశాను. స్మిత ముఖ చిత్రం. కట్‌డ్రాయర్. బ్రాలో కూర్చుండి వుంది. తడిగా వున్న అమె పెదిమలు మెరుస్తున్నాయి. ఆమె కళ్ళు మత్తుగా వున్నాయి. వెగటు కలిగించేటంత మత్తు!

కత్తిరించిన బొమ్మలో ఆమె ఆకారం పూర్తిగా లేదు. అయితే యిదే పోజు!

రెండో ప్రక్కకు త్రిప్పిచూశాను. దూరంగా లారీ వస్తోన్నట్టు వినిపించింది.




'మీరిచ్చిన కముదం పత్రిక ఎవరో తీసుకున్నారు. సీరియల్ చదవాలి. మరోకాపీ వచ్చే నెల తెప్పించగలరా?'

రఘునాధ్ పాడి ఆలోచనలో పడ్డాడు.

'నాదగ్గర మరో కాపీ వుండాలి. చిరిగిపోయినట్టుంది. యిస్తాను' అంటూ లేచి పుస్తకాల బీరువా వెతికాడు. అట్ట వూడిపోతున్నట్టుగా ఉన్న పత్రిక తీసుకువచ్చాడు. ముఖచిత్రం కత్తిరించి వుంది. కింద కట్‌డ్రాయర్ కనిపిస్తోంది. ముఖచిత్రం తిప్పాను. వెనుక ప్రక్క తమిళంలో విష యం రాసివుంది.

జానీవాకర్ తాగడం చక్కచి అభిరుచి అట!

జేబులోంచి కటింగ్ తీసి ముఖచిత్రం మీద పరచాను. సరిగ్గా అతుకు పెట్టినట్టుగా అమరిపోయింది.

'ఈ సీసాలు దిగుమతి చేయమని మనిషిని పంపిుం టారు. చదువు రానివాడు కాబట్టి బొమ్మతో వెళ్లి సీసాలు అక్రమరవాణా చేస్తున్నాడు. పనయిపోయినా బొమ్మ దాచుకున్నాడు. వెనకాల రెచ్చగొట్టే హావభావాలున్న స్మితవుంది కాబట్టి!' అన్నాను

రఘూనాధ పాడి టేబులు సొరుగు తెరవబోయాడు.

'కదలక మిస్టర్ పాడి! శంకరన్‌ను నువు చూడటానికి వచ్చినవుడే నిన్ను అనుమానించవలసింది. ఒక నేరస్తుడు ప్రాణాలతో దొరికేవాడు. ఈ ప్రాంతంలో నువు తప్పించి తమిళపత్రికలు తెప్పించేవారు లేకపోవడం వలన నువు యింత సులువుగా యింత త్వరగా పట్టుబడ్డావు. అక్రమ రవాణాకు తల కాయ నువ్వే! శంకరన్ అతడి స్నేహితుడూ. బొగ్గులవాళ్ళు నీ మనుషులే!'

"అబద్దం!"అరిచాడు పాడి.

అతడి మాటే అబద్దం అన్నట్టుగా వాకిట్లో సైరన్ మోగుతూ పోలీసు జీపు ఆగింది. శంకరన్‌కి అతడు విషం కాప్స్యూల్ యిచ్చి ఆత్మహత్యకు పురికొలిపాడు.

కమీషనర్ బూట్లు టకటక లాడించుకుంటూ లోపలకి వచ్చాడు.

"అభినందనలు యిన్స్పెక్టర్ సత్యంగారు! రాత్రి చాల సరుకుపట్టుబడిందటకదా!" అన్నాడు రఘునాధపాడి.

తలూతషి "మహారాష్ట్రనుండి సరుకువస్తోంది. బొగ్గులలారీలో వస్తోంది. కమీషనర్ గారికి సమాచారం వచ్చింది. ఆ సమాచారం తప్పుకాదు.' అన్నాను.

ఆయన నవ్వబోయి అగాడు. 'మీకు యీ సమాచారం శంకరన్ యిచ్చాడని నా అనుమానం అన్నాడు.

బల్లమీద టెలిఫోన్ మ్రోగింది. పాడి రిసీవరందుకుని నాకిచ్చాడు.

'కమీషనర్‌ను మాట్లాడుతున్నాను. శంకరన్ నిన్న సాయంకాలమే మరణించాడు.'

దిగ్గు న లేచి నిలబడ్డాను.

'సాయంకాలమా సార్! నిన్న సాయంకాలం అతడితో నేను మాట్లాడానుకదా!'.

'అవును అతడి ప్రాణం అప్పుడేపోయింది. సోడియం సైనెడ్ కాప్స్యూల్ మింగి చచ్చిపోయాడు'

'ఈజిట్!'

'అతడికి కాప్స్యూల్ ఎలా అందింది నీతోబాటు అతడిని చూడటానికి వెళ్ళిన వాళ్లెవరు'

'చెబుతాను సార్ !....అలాగే....పంపించండి..' అన్నాను నొక్కి పలికి. తర్వాత రిసీవర్‌ను రెస్టుమీద వుంచాను

